ప్రజాశక్తి
మంగళవారం 12 నవంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : నమస్తే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు కార్పొరేషన్‌లో రిజిస్టర్ చేసుకొని సూచించిన నియమ నిబంధనలు మేరకే విధులు నిర్వహించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్లో భూగర్భ డ్రైనేజీ కార్మికులకు రక్షణ ఉపకరణాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రెయినేజీ, పనులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ విధుల సందర్భంగా కార్మికులందరూ తప్పనిసరిగా రక్షణ ఉపకరణాలను ధరించాలని సూచించారు.

కార్మికులకు రక్షణ కల్పించడమే ప్రాధాన్యతగా 91 మంది భూగర్భ డ్రెయినేజీ కార్మికులకు నిర్ధేశించి రక్షణ ఉపకరణాలను అందించామని తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ అవసరమున్న ప్రజలు 14420 నెంబర్ కు తెలియజేసి వాహనాన్ని బుక్ చేసుకోవాలని కమిషనర్ సూచించారు. అదనపు కమిషనర్ వై.ఓ.నందన్, ఈ.ఈ. రహంతూ జానీ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ మాయాజాలం..!

రాష్ట్ర ప్రభుత్వం 2024-25 రాష్ట్ర బడ్జెను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. సుమారు రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా గంపగుత్తగానే ప్రకటించింది. బిసిలకు పెద్ద పీఠ వేశారు. ఇరిగేషన్ శాఖకు రూ.16,705 కోట్లు ఇవ్వగా అందులో తెలుగుగంగ పరిధిలో రూ.887 కోట్లు కేటాయించారు. సోమశిల, పెన్నా, కనుపూరు, సోమశిల- స్వర్ణముఖి లింకు కెనాల్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. ప్రభుత్వం ప్రకటించిన అనేక ప్రభుత్వ పథకాలు, హామీలు కనిపించలేదు. ఇప్పటికే ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. అతి కొద్ది నెలలు మాత్రమే ఉండడంతో బడ్జెట్ నామమాత్రంగానే ప్రకటించినట్లు తెలిసింది. కేటాయింపులు ఘనంగా ఉన్నా ఆచరణ ఎలా ఉంటుందో చూడాలి.

- ◆అంతా గంపగుత్తగానే
- ◆బిసిలకు పెద్ద పీఠ
- ◆తెలుగు గంగకు రూ.887 కోట్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఘనంగా ప్రవేశపెట్టింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో భారీగా ప్రకటించారు. మార్చి 31కు బడ్జెట్ ఈ బడ్జెట్ ముగియనుంది. ఇప్పటికే నూతన ప్రభుత్వం అనేక పథకాలకు నిధులు ఖర్చుచేసింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల విషయంలో స్పష్టత కనిపించలేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు ప్రస్తావన రాలేదు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారు. గత ప్రభుత్వం రోడ్లు, ఇతర భవనాల నిర్మాణాలను నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత బడ్జెట్‌లో పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.16,739 కోట్లు కేటాయించారు. ఆర్అండ్‌బికి రూ.9554 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోని ప్రధాన రోడ్డు మరమ్మతులు, కొత్తవి నిర్మాణాలు చేయాల్సి ఉంది. బడ్జెట్‌లో భారీ కేటాయింపులు జరిగాయి. సమయం తక్కువగా ఉండడంతో ఏ మేరకు ఖర్చు చేస్తారో చూడాలి.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయింపులు..!

రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. గత ప్రభుత్వం కన్నా కాస్త మెరుగైన నిధులు కేటాయించారు. తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద రూ.422 కోట్లు కేటాయించారు సోమశిల ప్రాజెక్టుకు రూ.193 కోట్లు, పెన్నా ఆధునికీకరణకు రూ.33.42 కోట్లు, సోమశిల- స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు రూ.66 కోట్లు, కండలేరు లిఫ్ట్ కెనాల్‌కు రూ.11 కోట్లు, కనుపూరు కాలువకు రూ.7 కోట్లు , వెలిగొండ ప్రాజెక్టుకు రూ. 393 కోట్లు కేటాయించారు. గతం కన్నా మెరుగ్గా ఉన్నప్పటికీ రానున్న రోజుల్లో ఈ మొత్తం ఖర్చు చేస్తారో లేదో చూడాలి. ప్రధానంగా సోమశిల హైలెవల్ కెనాల్ విషయంలో స్పష్టంగా లేదు. నూతన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడినా..వాస్తవంగా ఖర్చుపెడతారా చూడాలి. ఒచిన నిధులు దారి మళ్లించకుండా చూడాలి.

అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు

లెక్కలు బాగున్నాయి..ఆచరణే

మూలం రమేష్ - సిపిఎం జిల్లా కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంకెల లెక్కలు బాగున్నాయి...ఆచరణ ఎలా ఉంటుందో చూడాలి. ప్రజలకు మౌలిక సదుపాయాలు, వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కనిపించలేదు. నిత్యావసర ధరలు అకాశాన్నం టుతున్నాయి. ధరల నియంత్రణకు ప్రతిసారీ నిధులు కేటాయిస్తున్నారు. ఆచరణలో ఏ ఒక్క ధరనూ అదుపుచేయడం లేదు. జిల్లాలో రోడ్లు అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంత రోడ్లు దెబ్బతిన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి,బిసిలకు కేటాయి

అంకెల గారడిలా ఉంది..

కాకాణి గోవర్ధన్‌రెడ్డి-వైసిపి జిల్లా అధ్యక్షులు

చంద్రబాబునాయుడు అంకెల గారడి బాగా చేస్తారు.భారీ బడ్జెట్‌తోపాటు అన్ని వర్గాలకు పెద్ద పీఠ వేసినట్లు ప్రకటించారు. ఇది అమలే చూడాలి. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. అంతా పైపై మెరుగుల్లా కనిపిస్తోంది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు ఎలా చేస్తారో చూడాలి. సూపర్ సిక్స్ పథకాలు ప్రస్తావనే ఎక్కడా కనిపించ లేదు. లెక్కలు మాత్రం ఘనంగా కనిపిస్తున్నాయి.

అన్ని వర్గాలకు పెద్ద పీట

చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి - టిడిపి

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అన్ని వర్గాలకు పెద్దపీఠ వేసింది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంక్షేమానికి నిధులు కేటాయించింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. అభివృద్ధి సంక్షేమం ఈ ప్రభుత్వానికి రెండు కళ్లు అందుకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టాం. ఇది ప్రజా ప్రభుత్వం

వైసిపి బాటలోనే టిడిపి నడుస్తోంది..

ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత టిడిపి ప్రభుత్వం నడుస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే పోరాటం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు."ప్రజాపోరు" కార్యక్రమంలో భాగంగా సోమవారం నెల్లూరు నగరంలో పాల్గొన్నారు. నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని ముత్తుకూరు గేట్ సెంటర్ నుంచి గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ఇంటింటికి తిరిగిన సిపిఎం శ్రేణులు ప్రజలను కలిసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వ విధానాలను నచ్చక రాష్ట్రంలో టిడిపికి అధికారం ఇచ్చారన్నారు. ఈ విషయం మరిచిపోయి ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలపై విద్యుత్తు ఛార్జీల భారాలను మోపమంటూ హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు రూ.17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని కరెంటు బిల్లుల్లో ప్రజలపై భారం మోపుతుందన్నారు. ప్రభుత్వం ఈ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, లేదా ప్రభుత్వమే భరించాలని డిమాండ్‌చేశారు. వైసిపి ప్రభుత్వానికి భిన్నంగా ఏమీ ఈ ప్రభుత్వం వ్యవహరించడం లేదన్నారు తక్షణమే ట్రూ అప్ ఛార్జీల భారాన్ని విధించే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే అడ్డుకుంటామని గతంలో చెప్పిన తెలుగుదేశం నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు వేగవంతంగా బిగిస్తున్నారన్నారు. చెప్పేదొకటి,చేసేదొకటిలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. తక్షణమే ఈ చర్యలు ఉపసంహరించుకోకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో నవంబర్ మూడో వారంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని వేలాది మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందరూ తరలి రావాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పోరు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడం, వారి నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పోరాడడమే కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. వి. శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి వారి యోగ క్షేమాలు, పెరిగిన ధరలు, ఇతర సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పెంచిన ధరలు , ఇతర విషయాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, . నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు ఆర్.శ్రీనివాసులు పి. సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, మూలం ప్రసాద్, అత్తిమూరు. శ్రీనివాసులు,అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, కె.వి.రమణారెడ్డి, ఆవుల పెంచలయ్య, షేక్ ఫయాజ్, ఆర్ నగేష్, ఎం.చిరంజీవి కే. ఏమేలు శాఖా కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

16వ డివిజన్‌లో జరిగిన ప్రజాపోరు ర్యాలీలో 'వి.ఎస్‌ఆర్'

కలెక్టర్‌ను కలిసిన సివిల్ సర్వీస్ అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాకు క్షేత్రస్థాయి శిక్షణకు విచ్చేసిన ఐ ఎ ఎస్, ఐ పి ఎస్, ఐ ఆర్ ఎస్ వంటి సివిల్ సర్వీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఒ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె కార్తీక్‌లను వారి వారి క్యాంపు కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిశారు.కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో కమిషనర్ సూర్యతేజలను శిక్షణ నిమిత్తం విచ్చేసిన వారు కార్యాలయాల్లోని వివిధ విభాగాలకు చెందిన కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి ఉన్నారు.

'ఉత్తమ' అవమానం..!

విద్యాశాఖ నిర్వాహకం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు తీవ్ర అవమానం జరిగింది. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిర్వాహకం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం. ఆరోజు విజయవాడలో భారీ వర్షాలు, వరదలు కారణంగా ఈ కార్యక్రమం వాయిదా పడింది. నవంబర్ 11న ఉపాధ్యాయదినోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈనెల 9న రాష్ట్రంలోని 175 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేస్తూ, రాష్ట్ర విద్యాశాఖ నోటిఫికేషన్ ఇచ్చింది. అన్ని జిల్లాల నుంచి 5 నుండి 10 మంది వరకు అవకాశం దక్కింది. 10వతేదీ అందరూ ఉపాధ్యాయులు విజయవాడ చేరుకున్నారు. మంచినీటి వసతి, భోజన ఏర్పాట్లు చేశారు. తమ పేరు రావడంతో కొందరు ఉపాధ్యాయులు హడావుడిగా విజయవాడ వెళ్లారు. కుటుంబంలోనూ, బంధువులు, స్నేహితులు, అందరితో సంతోషం పంచుకున్నారు. తీరా అక్కడకు వెళ్లిన తరువాత సోమవారం ఉదయం కొందరి పేర్ల విషయంలో తప్పు జరిగిందని, వెళ్లిపోవాలని ఆదేశించారు. ఎందుకిలా చేశారని ప్రశ్నించిన ఉపాధ్యాయులకు మరింత అవమానం జరిగింది. కమిషనర్‌ను అడిగితే మరోసారి చూస్తామని, మంచి అవకాశాలు ఇస్తామని చెప్పిపంపినట్లు తెలిసింది. ఈ సంఘటన ఉపాధ్యాయుల్లో కొందరి ఆవేదన కలిగించింది. ఈ విషయంపై పిఆర్‌టియు నాయకులు తిరుపతయ్య తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల విద్యాశాఖ ఇలా అవమానకరంగా వ్యవహరించడం సరికాదని, ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

ఈనెల 10న గుంటూరు నగరంలో చెస్ వింగ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్లో నెల్లూరు ప్రశాంతి నగర్ బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ మూడో తరగతి విద్యార్థి దక్షిత ప్రతిభ కనబరిచారు. ఆ విద్యార్థి రెండవ స్థానంలో నలిచారు. ఐదవ తరగతి చదువుతున్న ఆదిత్య హనుమా ఎనిమిదవ స్థానంలో నిలిచారు. చెస్ టోర్నమెంట్ లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరచడంపై స్కూలు యాజమాన్యం తమ హర్షాన్ని తెలిపింది. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, ప్రిన్సిపల్ డాక్టర్ శ్వేత సంధ్య అభినందించారు.

బసిరెడ్డిపాలెంలో ఆధార్ శిబిరం

గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని బసిరెడ్డి పాలెంలలో జెడ్‌పిహెచ్ స్కూల్లో స్పెషల్ ఆధార్ సెంటర్‌ను సోమవారం బసిరెడ్డిపాలెంలో ఆ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు ప్రారంభించారు గ్రామంలోని 11 ఆధార్ లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు స్టాప్ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రమేష్

ఆర్ఆర్‌పాలెంలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి -లింగసముద్రం

గ్రామంలో జ్వరాలు విఫరీతంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు వైద్యసేవలందించాలని ఉద్దేశ్యంతో రాచెరువు రాజుపాలెం మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు సోమవారం నిర్వహించారు.మెడికల్ క్యాంపులో 73 మందికి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వైద్యసేవలందించారు. జ్వరం వచ్చి తగ్గిన వారు కీళ్ల నొప్పులతో 13 మంది బాధపడుతున్నారు. కొత్తగా రెండు జ్వరములు కేసులు నమోదయ్యాయి. వారికీ కూడా డెంగ్యూకు సంబంధించిన పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ వచ్చింది. పర్యవేక్షకులు టీము గా ఏర్పడి గ్రామంలో ఇంటింటిని సందర్శించారు. కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. శుక్రవారం చేయాలన్సిన పనులు వివరించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ఆ గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ని ప్రతి వారానికి రెండుసార్లు క్లోరినేషన్ చేయించాల్సి ఉందన్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట :ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు

అభివద్ధి, సంక్షేమ కార్యక్రమములకు వారధిగా శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన స్పందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపేందుకు, అభివద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : కుటుంబం ఉన్నతంగా ఎదగాలంటే విద్య తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డి ఆర్ ఒ ఉదయభాస్కర్ ఇతర అధికారులతో కలసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమర యోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ హిందూ, ముస్లిం ఐక్యత కు ఎంతగానో కషి చేశారన్నారు. మేయర్ స్రవంతి, ప్రధానమంత్రి 15 సూత్రాల కమిటీ సభ్యులు ఎలీషా కుమార్ మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ మోహన్ రావు, డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి, నాయకులు సురేంద్ర బాబు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ఆజాద్ ఆశయ సాధనకు కృషి : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలో ఆవాజ్ జిల్లా కార్యాలయం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళి అర్పిజంచారు. జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా రంగంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఖలీఫా ఉద్యమం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పదేళ్ల జైలు శిక్షను అనుభవించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడుతూ స్కాలర్షిప్లకు యూనివర్సిటీలకు పేర్లు మార్చి స్వతంత్ర సమరయోధులను కించపరుస్తున్నారని అటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బిపి నరసింహ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ వేల సంఖ్యలో దేశంలో విద్యా సంస్థలను స్థాపించారన్నారు. అక్షరాస్యతను పెంచేందుకు కషి చేశారన్నారు. ఆవాజ్ జిల్లా కమిటి సభ్యులు షేక్ రియాజ్, పి షబ్బీర్, ఆవాజ్ నగర కమిటీ సభ్యులు రియాజ్, ఫయాజ్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆవాజ్ నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కారమవుతాయని కొండంత ఆశతో వస్తుంటారని, అటువంటి అర్జీలను ప్రత్యేక శ్రద్ద పెట్టి పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు మొత్తం 350 అర్జీలు స్వీకరించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా 18 సం. నిండిన ప్రతిఒక్కరికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపే వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్ఒ ఉదయభాస్కర్ , జడ్పీ ఇన్‌ఛార్జి సిఇఒ మోహన్ రావు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విఒఎలను విధుల్లోకి తీసుకోవాలి

ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా నూతన విఒఎలను ఎంపిక చేసి సమావేశాలు నిర్వహిస్తున్నారని, విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని గుడ్లూరు ప్రాంతానికి చెందిన కొంత మంది విఒఎలు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పాల్గొని కలెక్టర్ ఓ ఆనందకు వినతిపత్రం అందజేశారు విఒఎలు మాట్లాడుతూ గుడ్లూరు మండలం వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న 34 మంది విఒఎలను కూటమి ప్రభుతత్వం విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అయితే 11 మంది విఒఎలు తమకు అన్యాయం జరిగిందని,న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. న్యాయస్థానం తొలగించిన విఒఏలను విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వాటిని భేఖాతర్ చేస్తూ ఏసి కె.సింహాద్రి రావు, ఎపిఎం ఎం చినబాబు విధుల్లోకి తీసుకొకుండా అనధికారికంగా విఒఏలను ఎంపిక చేసి సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తొలగించిన విఒఎలను విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

ఆశా వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి

కలిగిరి మండలం రావులకొల్లు గ్రామానికి చెందిన ఆశా వర్కర్ పందిటి విజయమ్మను అకారణంగా తొలగించడం దారుణమని, తోటి ఆశా కార్యకర్తలు ఐదు రోజుల పాటు ధర్నా కార్యక్రమానికి హాజరైయ్యారన్న కారణంగా కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 22 మంది ఆశా కార్యకర్తలకు నెల రోజుల వేతనం నిలిపివేయడం దారుణమని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తొలగించిన ఆశా కార్యకర్తను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ధర్నాలో పాల్గొన్న అల్లూరు మండలం ఇసుకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్‌కు, టిపి గూడూరు మండలం కోడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన ఆశా వర్కర్‌కు మరో 22 మంది ఆశా వర్కర్లుకు వేతనాలు నిలిపివేశారన్నారు. ఏ.పి ఆశా వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డి అన్నపూర్ణమ్మ

కమిషనర్ కార్యాలయంలో..

గర పాలక సంస్థ పరిధిలో అందుకున్న స్థానిక సమస్యలను నిర్దేశించిన గడువులోపు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అదనపు కమిషనర్ నందన్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ కష్ణ కిషోర్, మేనేజర్ ఇనాయతుల్లా ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌ఐసిని పరిరక్షించుకుందాం..

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం ఐఆర్డీఎను అడ్డుపెట్టుకొని ఎల్‌ఐసిలో తీసుకొస్తున్న మార్పులను వ్యతిరేకిస్తూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఎల్‌ఐసి ఎఒవై నెల్లూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎల్‌ఐసి డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలోలో డివిజన్ అధ్యక్షులు శివయ్య ఆధ్యర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. మంజునాథ్, సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావు , ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రవి కిషోర్ లు పాల్గొన్నారు మంజునాథ్ మాట్లాడుతూ అక్టోబర్ 1వతారీకు నుండి కేంద్ర ప్రభుత్వం, ఐ ఆర్ డి ఏ లు కలసి నూతనంగా ప్రవేశపెట్టబడిన ఎల్‌ఐసి పాలసీల్లో మొదటగా 68 సంవత్సరాల నుండి ఎల్‌ఐసి ఏజెంట్లకు ఇస్తున్నటువంటి కమిషన్ను ఏడు శాతం కోత విధించడం దారుణ మన్నారు.కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి ప్రసాదు, సిఐటియు నాయకులు నగేష్, బలరాం, ఎల్‌ఐసి సిబ్బంది, చిత్తూరు,ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఏజెంట్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సిపిఎం ప్రజాపోరు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలో నాలుగో రోజు రోజుకు చేరింది. సోమవారం మొగుళ్లూరు గ్రామంలో ఎస్‌సి,ఎస్‌టి కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ గ్రామంలో గత నెల రోజుల నుండి మంచినీటి మోటార్లు చెడిపోయిన కారణంగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నా మన్నారు. వీధి దీపాలు వెలగడం లేదన్నారు. సిపిఎం నాయకులు స్పందిస్తూ మోగుల్లూరలో బోరకు వెంటనే మరమ్మతులు చేసి గ్రామస్తుల దాహర్తిని తీర్చాలని డిమాండ్ చేశారు.సిపిఎం నాయకులు దా మా కష్ణయ్య పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, గ్రామస్తులు రేణుమాల వెంకటేశ్వర్లు గౌడ్ పేరు మహేశ్వరరావు, కొమరగిరి అంకయ్య కొమరగిరి అన్నపూర్ణ ఉన్నారు.

గుడ్లూరు మండలంలో..

30వ డివిజన్‌లో..

నెల్లూరు : నెల్లూరులోని 30వ డివిజన్ కొత్తూరు రామకోటయ్య నగర్‌లో ప్రజా సమస్యలపై" సిపిఎం ప్రజాపోరు" నిర్వహించారు. స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుబారాలు మోపుతున్నాయన్నారు.శాఖ సభ్యులు ఎస్‌డి. హమీద్, నరికే దశయ ఆటో సంఘం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో..

నెల్లూరు రూరల్ : నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరు యాత్రనెల్లూరు రూరల్ మండలంలోని పాత వెల్లంటి, కొత్త వెల్లంటి కందమూరు, సౌత్ మోపూరు, మొగళ్ళపాలెం, ఆమంచర్ల, దొంతాలి గ్రామాలలో రెండో రోజు కొనసాగింది.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరు పాలు, అల్లాడి గోపాల్ మాట్లాడారు. మండలంలో పొట్టే పాలెం కలుజు, ములుమూడి కలుజులకు హై లెవెల్ వంతెన లను వెంటనే నిర్మించాలని, నెల్లూరు తాటిపర్తి రోడ్ వెంటనే పూర్తి చేయాలని, మొ గళ్ళపాలెం లోని క్రికెట్ స్టేడియాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు. రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి. జనార్ధన్, గంప సుధీర్, పాదర్తి మస్తానయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, బాలు, ఆదిశేషయ్య, పెరతూరు. నాగరాజు, అచ్చి అనంతయ్య, మరి మేసి. కామాక్షయ్య, కట్టా శ్రీనివాసులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో..

దర్గా నిర్మాణానికి చేయూత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నియోజకవర్గ పరిధిలోని చేజర్ల మండలం వావిలేరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మస్తాన్ వలి బాబా దర్గాకు ఆత్మకూరు ఎపి ప్రజా వైద్యశాల ఎమ్‌డి విజయం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ తనవంతు సాయం అందజేశారు. రూ.15వేలు విలువైన సిమెంటు కట్టలను ట్రస్ట్ సభ్యుడు అశోక్ ద్వారా వారికి చేర్చారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు బీబీజాన్, ఖాదర్‌హుస్సేన్, రాంబాబు, రాయప్ప, హరికృష్ణ తదితరులున్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని శ్రీరామపురం పంచాయతీలోని రామలింగా పురంలో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, దగదర్తి మండల టిడిపి ఇన్‌ఛార్జి పమిడి రవికుమార్ చౌదరి సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి జలదంకి శ్రీహరి నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం హనుమంతరావు, చెన్నూరు గ్రామ యూనిట్ ఇన్‌ఛార్జి పాపన మల్లిఖార్జున రెడ్డి, బి.టి.శ్రీనివాసులు రెడ్డి, ఈదల రవిక్రిష్ణారెడ్డి, నలుబోలు రాధాకృష్ణారెడ్డి, రెడ్డిమాచు రవీంద్ర, గాలి సురేష్, గాలి రమేష్, మల్లిఖార్జున, హజరతయ్య పాల్గొన్నారు.

ముగిసిన ప్రత్యేక ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి : రెండురోజుల పాటు నిర్వహించిన ఓటర్ల ప్రత్యేక ప్రచారం విజయవంతంగా ముగిసినట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శని ఆదివారాల్లో జరిగిన ఓటర్ల ప్రత్యేక ప్రచారంలో నియోజకవర్గంలోని 8 మండలాల్లో 323 పోలింగ్ బూత్‌లకు గాను 192 కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారని, 137 ఓట్లు చనిపోయిన వారివి, వివాహం చేసుకొని వెళ్లిన వారి ఓట్లును, తొలగించేందుకు, 112 ఓట్లు ఓటర్ల లిస్టులో పేరు, చిరునామాల్లో మార్పులకు దరఖాస్తులను సంబంధిత బిఎల్‌ఓలు దరఖాస్తు ఫారంలను సేకరించారన్నారు.

రక్తహీనతను అధిగమించాలి

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం" కింద సోమవారం గర్భిణులకు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్డ మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా డాక్టర్ల వద్ద వైద్యపరీక్షలు చేయించుకోవాలని, ప్రతిఒక్కరూ రక్తహీనత లేకుండా చూసుకోవాలని కోరారు. లింగ వివక్షత వుండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరప్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్డ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, సూపర్‌వైజర్ సుగుణమ్మ, హెడ్ మేల్‌నర్స్ ప్రవీణ్, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ తమ్మినేని శ్రీనివాసులు సతీమణి షర్మిల పుట్టినరోజు సందర్భంగా లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కావలిలోని రైల్వే స్టేషన్, ఆర్‌టిసి, పెద్దపవని బస్టాండ్, ట్రంకురోడ్డు, ఉదయగిరి బ్రిడ్జ్, కలుగోళమ్మ గుడి, శివాలయంలో ఉన్న నిరాశ్రయులకు షర్మిల పుట్టినరోజు సందర్భంగా లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాతికొండ నవీన్ మాట్లాడారు. కార్యక్రమంలో తమ్మినేని షర్మిల, లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యులు ప్రవంతి, సహృద, శశాంక్, సురేష్ పాల్గొన్నారు.

హోరాహోరీగా నెట్‌బాల్ పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం వేదికగా సాగుతున్న రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నెట్‌బాల్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి విచ్చేసిన 39 టీములకు చెందిన క్రీడాకారులు తమ జట్టును విజయం దిశగా నడిపేందుకు హోరాహోరీగా తలపడుతున్నారు. ఆయా జిల్లాల క్రీడాకారులు కోచ్‌లు మేనేజర్లు ప్రోత్సహిస్తూ పోటీలు సాగుతున్నాయి. నిర్వాహకులు క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వసతులు తీసుకోవడంతో రాష్ట్రస్థాయి పోటీలు ప్రశాంతంగా సాగుతున్నాయి. సోమవారం జరిగిన క్వార్టర్ ఫైనల్ పోటీల్లో అండర్-19 బాలుర, బాలికలు, అండర్-17 బాలుర జట్లు తలపడ్డాయి.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీకి 23 లక్షల 60వేల రూపాయలతో కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్ బిలకపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బోగోలు పంచాయతీ అరుంధతీయవాడలో సిసి రోడ్డు మాజీ ఎంపిటిసి బిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి సహకారంతో బోగోలు పంచాయతీలో సిమెంట్ రోడ్లకు డ్రైయిన్ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. బోగోలు పంచాయతీకి సుమారు రూ.35లక్షల ఎస్.ఆర్.జి.ఎస్. నిధులతో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో బోగోలు పంచాయతీలో శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పర్యటించినప్పుడు పంచాయతీలో ఉన్న సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఎన్నికల్లో గెలిచిన వెంటనే సమస్యలను తీరుస్తామని, మాట చెప్పి మాట నిలబెట్టుకున్న శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి అని, ఇచ్చిన మాట ప్రకారం బోగోలు పంచాయతీకి నిధులను విడుదల చేశారని, నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు, పుష్పరాజు రమేష్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిసిరోడ్డు పనులు ప్రారంభం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నువ్వూరుపాడు గ్రామ పంచాయతీలోని అంబేద్కర్ నగర్ ఎస్‌సి కాలనీకి నూతనంగా మంజూరైన సిసి రోడ్లను ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.90లక్షల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గొల్ల గుండాల బుజ్జిరెడ్డి, మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-బిట్రగుంట : భర్త వేధింపులు తాళలేక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామం అరుంధతీయవాడకు చెందిన బొడ్డు బాలాజీ 10 సంవత్సరాల క్రితం గుడ్లూరు మండలం నర్సాపురం గ్రామానికి చెందిన లలితతో పెద్దల వివాహం చేశారని, వారికి ఇద్దరు సంతానం వివాహం అనంతరం బాలాజీ మద్యానికి వ్యసనంగా బానిసై ఏటువంటి పనిచేయకుండా కుటుంబ పోషణ నిమిత్తం అప్పులు చేసేవాడని తెలిపారు. అప్పులు చేసిన విషయం భార్య తెలియడంతో తరచూ ఇంట్లో గొడవలు చేస్తున్నా తరచూ భార్య లలితతో ఇంట్లో గొడవలు పెట్టుకొని ఆమెను కొట్టడం చేసేవాడని, వేధింపులు తట్టుకోలేక పలుమార్లు పుట్టింటికి వెళ్లిన తిరిగి కాపురానికి పెద్దల సమక్షంలో మాట్లాడుకొని తెచ్చుకునేవాడని తెలిపారు. గత మూడు రోజుల నుండి వేధింపులు తట్టుకోలేక జరిగిన విషయాన్ని తల్లి తండ్రులకు తెలియజేసింది. పుట్టింటికి తీసుకెళ్లాలని చెప్పిందని తెలిపారు. ఈలోపే భర్త బాలాజీ వేధింపులు తట్టుకోలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో పురుగుమందు తాగి చనిపోయిందన్నారు. మృతురాలి అన్న యడవల్లి నరసింహారావు 9వ తేదీన బిట్రగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడు బాలాజీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజాపోరు'

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు

ప్రజాపోరుయాత్ర పడుగుపాడులో 4వ రోజు సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ముస్లిములు ఎదుర్కునే సమస్యలపై కాటంరెడ్డినగర్, ఎన్‌టిఆర్ కాలనీ, చంద్ర మౌళినగర్, పెద్దపడుగుపాడు ప్రజాపోరు యాత్రలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలపై కపట నాటకాలు ఆడుతుందన్నారు. గత ఆరు నెలల నుంచి ఇమామ్, మౌజన్‌లకు జీతాలు ఇవ్వలేదన్నారు. మసీదులు కబరస్తంల అభివృద్ధికి నిధులు కేటాయింపు కూడా జరగలేదని దులహన్ పథకం ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మైనారిటీలకు సబ్సిడీ లోన్లు కూడా ఇంకా అమలు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేస్తుందన్నారు. ట్రూ అప్ ఛార్జీల పేరిట వేలకోట్లు ప్రజలపై భారాలు వేసిందన్నారు. 14వ తేదీ కోవూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, బుజ్జియ్య, పెద్దన్న, బాబు, రమేష్, సర్దార్, సురేష్, ఫాతిమా, మణి, శ్రీనివాసులు, విజయ్, రత్తమ్మ, చిన్నమ్మ, ఛాన్‌బాషా, రమణయ్య, కాలేషా, మాబాషా, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ప్రజలపై విధించిన విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారాలను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున డిమాండ్ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానీబాషా, మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ ఖాదర్ బాషా, మొలతాటి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు దత్త శ్రీ కోటయ్య, సిఐటియు నాయకులు రాధయ్య, రాజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండలంలో ప్రజాపోరుయాత్రను నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడు తూ 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కె.జక్రయ్య, ఉప్పలపాడు మస్తాన్, గాడి సుధాకర్, సంధాని, వెంకటేష్, శంకరయ్య, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి చేపడుతున్న ప్రజాపోరును విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శివాలయం వీధి, ఎసిఎస్‌ఆర్ కాలనీల్లో ప్రజాపోరు కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 14వ తేదీన కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పలువురిని కోరారు. బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిపిఎం బస్టాండ్ శాఖ కార్యదర్శి ఎస్థాని ఆధ్వర్యంలో బస్టాండ్, మెయిన్‌బజార్ పలు ప్రాంతాలలో ప్రజాపోరు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా లక్ష్మీపతి, ఎస్థాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతున్నాయన్నారు. ధరలో అడ్డూఅదుపు లేకుండా సామాన్య మధ్య తరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. తక్షణమే ధరలు తగ్గించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర, సాలారుద్దీన్, కొండా లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్ పలు ప్రాంతాలలో ప్రజాపోరు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాపోరు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నిత్యావసరాల ధరలు విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయని సామాన్య ప్రజలు పెరిగిన ధరలతో విసిగిపోతున్నారన్నారు. నియంతృత్వాన్ని అమలు చేయడానికి రాజ్యాంగ విరుద్ధంగా జమిలీ ఎన్నికలు నిర్వహణ సిపిఎం వ్యతిరేకిస్తుందని తెలిపారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "ప్రజాపోరు యాత్ర" పట్టణంలో నాలుగో రోజైన సోమవారం 20వ వార్డు శాంతి నగర్లో నాయకులు ఇంటింటికి కరపత్రాలను పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పసుపులేటి తిరుపాలు, వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం 14వ తేదీన ఆర్‌డిఒ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు వి.బాబురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దారుకు సమస్యను వివరిస్తున్న నాయకులు

భూ సమస్యలకు పరిష్కారం చూపాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఉదయగిరి

బిజ్జంపల్లి రైతుల భూ సమస్యలకు పరిష్కరం చూపకపోతే సిపిఎం రైతు సంఘంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, రైతు సంఘం నాయకులు కాకు.వెంకటయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ఫిర్యాదుపై తహశీల్దార్ ఎం.సుభద్ర కార్యాలయానికి పిలిచారని త్వరగా సమస్యను పరిష్కరించి తగు న్యాయం చేస్తామన్నారన్నారు. గ్రామ రైతుల భూ పాత్రలలో ఉన్న నోషనల్ ఖాతాల నెంబర్లను తొలగించి నూతన పాస్ బుక్కులు అందించి అమాయక ముస్లిం మైనార్టీలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు భాషామొహిద్దీన్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి- వరికుంటపాడు

కార్తీక సోమవారం సందర్భంగా పెద్దిరెడ్డిపల్లి త్రిపురేశ్వర స్వామి ఆలయంలో వరికుంటపాడు శివాలయంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉదయం తెల్లవారుజాము నుండి కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత తెల్లవారుజామున శివపరమాత్ములకు అభిషేకాలు నిర్వహించి ఆలయ అర్చకులు భక్తులకు గోత్రనామాలతో పూజలు చేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

పనులను పరిశీలిస్తున్న అధికారులు

నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

నాణ్యత ప్రమాణాలతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీరాజ్ డిఇఇ సిహెచ్ మణికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిధిలోని గన్నెపల్లి ఎస్‌సి కాలనీలో సిమెంటు కాంక్రీటు రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభం చేపడుతున్న పనులను ఎఇ శ్రీనివాసరాజుతో జరుగుతున్న పనులను ఇసుక కంకర్ స్టీల్ చేపడుతున్న పని విధాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.7.45 లక్షలతో 3 రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా వాటిని పరిశీలించి రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశామన్నారు. ఈ పనులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో ఈ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాల్లో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, సర్పంచ్ వెంకట స్వామి నాయుడు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు గడ్డం శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉదయగిరి వాసికి సత్కారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరికి చెందిన పి.సంధాని బేగం పట్టణంలోని నార్త్ ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్నారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మైనారిటీ కమిషనర్ షీరిన్ బేగం చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉర్దూ ఉత్తమ అవార్డు అందుకున్నారు. సరళమైన విద్యాబోధనలో సులువైన మెలకువలతో ప్రదర్శిస్తూ విద్యార్థులకు ఉర్దూ బోధన అందించడం అవార్డులు ప్రశంసాలు ఈ ఉపాధ్యాయులకు సొంతమయ్యాయని మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మిత్ర బృందం కుటుంబ సభ్యులు సంధాని బేగంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అవార్డు అందజేసిన మైనార్టీ కమిషనర్‌కు విజయవాడ ఉర్దూ అకాడమీ సంస్థకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

గోనుగుంటకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

టిడిపి జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధులు సంక్షేమ శాఖ కార్పొరేషన్ పూర్వపు చైర్మన్ గోణుగుంట కోటేశ్వరరావుకి రాష్ట్ర గ్రంథాలాయ పరిషత్ చైర్మన్‌గా ప్రభుత్వ నామినేటెడ్ పోస్టు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చినదులకు కోటేశ్వరరావును అభినందిస్తూ, సిఎం నారా చంద్రబాబు నాయుడుకి దివ్యాంగ నాయకుడికి నామినేటెడ్ పోస్టు ఇచ్చినందుకు దివ్యాంగులు తరఫున మండవ వెంకట్రావు ధన్యవాదాలు తెలియజేశారు.

మద్యాన్ని నియంత్రించాలి

ప్రజాశక్తి-కావలి

మద్యాన్ని నియంత్రించి, అడిక్షన్ సెంటర్‌లు పెట్టాలని, పెంచిన కరెంట్ ఛార్జీలను తక్షణం తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం, వ్య.కా.సం., కె.వి.పి.ఎస్. సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్.డి.ఒ. సన్నీవంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిపిఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్.డి.ఎ. కూటమి తాను గెలిస్తే, మద్యాన్ని నియంత్రిస్తానని, వాగ్దానం చేసి, గెలిచిన తర్వాత మద్యాన్ని ఏరులై పారిస్తుందన్నారు. గుడి బడి, బస్టాండ్ సమీపాల్లో మద్యం షాపులు విచ్చలవిడిగా పెట్టి, అమ్మకాలు సాగిస్తున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎలా బెల్ట్ షాపులు ఉండేవో, ప్రస్తుతం కూడా అలాగే బెల్ట్ షాపులు పెట్టారన్నారు. అధికారులు చూస్తూ కూడా పట్టించుకోవడం లేదన్నారు. అడిక్షన్ సెంటర్లు పెట్టలేదన్నారు. పెంచిన, పెంచుతున్న కరెంట్ ఛార్జీల భారం రూ.18వేల కోట్లు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, మద్యాన్ని నియంత్రించి, అడిక్షన్ సెంటర్లను పెట్టాలని మాల్యాద్రి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్య.కా.సం. నాయకులు పేముల సీతారామయ్య, మారుపూడి రాధాకృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు కె.జాన్, ఎస్.మధు, డి.కమలాకర్, ఆర్. సీతారామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వ కాలేజీలను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని "బిసి ఐక్యత భవన్" రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్, బిసి ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, "బిసి ఐక్యత భవన్" ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు నారాయణ కలసి గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కావలి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ వంశీకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ (శివ) మాట్లాడుతూ కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రయివేట్ కళాశాలలకు ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత బిసి ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు మాట్లాడుతూ కావలి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రయివేట్ కళాశాలలకు ఫీజులు కట్టలేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అందువల్లే చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలను కావలి పట్టణంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా నెల్లూరు తర్వాత అతిపెద్ద పట్టణమైన కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజలపై చదువులు చదువుకోవాలంటే ప్రభుత్వ కళాశాలలు లేకపోవడంతో ప్రయివేట్ కళాశాలలకు అధిక ఫీజులు కట్టలేక మధ్యలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారని కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. కావలి డివిజన్ పరిధిలోని 10 మండలాలలో 6లక్షల మంది ప్రజలు కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు విద్యను దూరం చేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయివేట్ కాలేజీలలో చేరిస్తే ఆర్థికంగా దెబ్బతిని ఉన్న ఆస్తిని కూడా అమ్ముకొని చదువుకునే రోజులు వచ్చాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ప్రతి మండలంలో ఒకటి ఏర్పాటు చేయాలని ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో బిసి ఐక్యత భవన్ కార్యవర్గ సభ్యులు నారాయణ,మధు, రమేష్, రామయ్య, శ్రీనివాసులు, నాగేశ్వరావు, శివ కోటయ్య, రాజా, వేణు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

అబుల్‌కలాం ఆజాద్‌కు నివాళులు

ప్రజాశక్తి-కావలి

సోమవారం వెంగళరావు నగర్‌లో ఉన్న స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి సయ్యద్ గులాం ముహియుద్దీన్ అహ్మద్ బిన్ ఖైరుద్దీన్ అల్ హుస్సేనీ (మౌలానా అబుల్ కలాం ఆజాద్) జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన బహుభాషా కోవిదుడని తెలియజేశారు. ఆయన కుటుంబం కాందీశీక కుటుంబమైన ఇక్కడే స్థిరపడి, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిందన్నారు. ఆజాద్ అనే కలంతో అనేక రచనలు చేసారని ఆయన చేసిన తొలి వృత్తి పాత్రికేయం అని, భారత సంగ్రామంలో గాంధీజీతో కలిసి నడిచి పిన్న వయస్సులో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ద్వంద్వ జాతి సిద్ధాంతానికి వ్యతిరేకంగా మాట్లాడిన తొలి వ్యక్తియని, ప్రాథమిక విద్యను పొందడం ప్రతి వ్యక్తి హక్కు అని చాటి చెప్పిన భారతరత్నను పొందిన తొలి విద్యాశాఖ మంత్రియని తెలియ చేసారు. ఈ సందర్భంగా పాఠశాలకు నూతనంగా ప్రధానోపాధ్యాయులుగా చేరిన వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబుల్ కలామ్ ఆజాద్ గొప్ప జాతీయ భావజాలం గలిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పని చేసినప్పుడు అనేక విద్యా సంస్కరణలు చేపట్టారని, అనేక జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేసారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి టి.కొండారెడ్డి, సీనియర్ టీచర్స్ బి.శాంతకుమారి, కె.ఎస్.అంజాద్‌అలీ, ఐ.శ్రీనివాసులు, షేక్ .సాబిరాబేగమ్, ఎ.శ్రీలక్ష్మీ, వై.రజని, కె.విజయలక్ష్మి, కె.ఏసురత్నం, జె.గౌరుశంకర్, వి.శ్రీనివాసులు, షేక్.రఫీ, ఎస్.వి.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ప్రజాశక్తి-కావలి : స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న, మౌలానా అబుల్ కలాం ఆజాద్ రాజకీయ వేత్తలకు ప్రజా ప్రతినిధులకు ఆదర్శప్రాయుడని లోక్ అదాలత్ సభ్యులు, గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల (వెంగళరావు నగర్)లో పాఠశాల ఆవరణలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టిన రోజున జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నరేంద్ర శ్యామ్ సుధాకర్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విద్యా వ్యవస్థను నిర్మించి విద్యా ప్రాముఖ్యతను దేశ ప్రజలకు తెలియజేశారు. ఆయన రూపకల్పన చేసిన విద్యా విధానం నేడు అమలులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో బిజ్జంపల్లి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి హైస్కూల్లో హెచ్‌ఎం నాయబ్‌తో విద్యార్థులకు అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, భాషా మోదిన్, ఫరీద్ భాషా మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఆవాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు విరాళం

ప్రజాశక్తి-కావలి : త్వరలో ప్రారంభం కానున్న రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రి నిర్వహణ కోసం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యాలమూరి కొండారెడ్డి, ఆయన భార్య, విశ్రాంత ఉపాధ్యాయిని అరుణ భారతీదేవి కలసి సోమవారం ఒక లక్ష ఇరవై ఆరు వేల రూపాయలు విరాళం రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ వంశీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా దాత కొండారెడ్డి మాట్లాడుతూ కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా ఆసుపత్రి నిర్మాణం హర్షణీయమని, తెలిపారు. ఈ మేరకు దాత కొండారెడ్డిని ఆర్‌డిఒ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, తలసేమియా కేంద్రం కన్వీనర్ కె.హరినారప రెడ్డి, రెడ్‌క్రాస్ పరిపాలనాధికారి బిఎస్ ప్రసాద్, తదితరులున్నారు.



CHANGE OF NAME

I, MOHAMMED AYMAN FATHIMA (Old Name), Resident at D.No. 20-3-138, Kotamitta, Near Masjid Sahaba, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK AYMAN FATHIMA** (New Name) C/o. SHAIK AREEF BASHA.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 57/2024
షేక్ షహనాజ్ ...వాది
వర్సెస్
షేక్ మం జాన్ ... ప్రతివాది
To షేక్ మంజాన్,
తండ్రి మంజాన్ సాహెబ్(లేట్),
హౌస్ నెంబర్:11-2-104, ఎమ్.ఆర్.ఓ.ఆఫీస్ వెనుక, కోట కట్ట కందుకూరు నెల్లూరు జిల్లా.
దావాసమను
పై నెంబరు వాది మీ వివాహాన్ని రద్దు నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ: 05-12-2024 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 నిమిషములకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున దావాను తీర్మానించబడును తెలుసుకొనవలయును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 05-12-2024
ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

సర్వీసు వైర్లు చోరీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలం పరిధిలోని అనుమ సముద్రం గ్రామంలో నివాసముంటున్న రామాపురం వెంకటసుబ్బయ్య అనే రైతు పొలంలోని సర్వీస్ వైర్లు కట్ చేసి మోటార్ స్టార్టర్లు ఎత్తుకు వెళ్లారు. వెంటనే దొంగలను పట్టుకోవాలని బాధితుడు పోలీసులను కోరారు.

విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

కొండాయపాలెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో సోమవారం భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా నవంబర్ 11 న దేశ వ్యాప్తంగా ' జాతీయ విద్యా దినోత్సవాన్ని (రాష్ట్రీయ శిక్షా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, మానవతా వాది, బహు భాషా కోవిదుడు, భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవాలని 2008 న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని అన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమేశ్వర రావు, కిరణ్ విద్యా వాలంటీర్ రాణి విద్యార్థులు పాల్గొన్నారు

ఎస్‌పి కార్యాలయంలో

ఎస్‌పి కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 98 ఫిర్యాదులను బాధితులనుంచి స్వీకరిం చామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించామన్నారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, డిటిసి డిఎస్‌పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి-1,2 సిఐకంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

కరాటేలో చిచ్చర పిడుగులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జాతీయ స్థాయి కరాటే వేదికలపై సత్తా చాటుతున్న ఈ చిన్నారులు పా ల్గొన్న ప్రతి టోర్నమెంట్‌లో పతకాలు వివిధ గ్రాండ్ ఛాంపియన్ షిప్పులను కైవసం చేసుకొంటున్నారు. జాతీయ స్థాయి కరాటేలో సత్తా చాటుతున్న ఈ చిచ్చర పిడుగులంతా పాఠశాల విద్యార్థులే కావడం గమనార్హం. విద్యార్థులు అయితేనేమి జాతీయ స్థాయి కరాటే వేదికలపై చిచ్చర పిడుగులుగా మారి సత్తా చాటు తున్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో జరిగే పోటీల్లో సైతం తమ ప్రతిభను చాటుతున్నారు. ప్రతి టోర్నమెంట్‌లో పతకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. "కృషి ఉంటే మనుషులు ఋషులౌ తారు.. మహా పురుషులౌతారు" అన్న నానుడిని అక్షరాలా నిజం చేసి చూపించారు. ఈ విద్యార్థులు కఠోర శ్రమతో జాతీయ స్థాయి కరాటే పోటీలలో అద్భుతంగా రాణించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపి స్తున్నారు. ఈ కరాటే చిచ్చర పిడుగుల గురించి సేకరిం చిన మేరకు వివరాలిలా వున్నాయి. జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు జి. శశాంక్, ఎం. ముకేశ్, పి. హేమంత్, పి. జాశ్వంత్, ఇ. హి మకేష్ లు ఈ నెల 9, 10 తేదీలలో తిరుపతి జిల్లాలో జ రిగిన ఫస్ట్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షి ప్- 2024లో (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, కేరళ) పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో నిర్వ హించిన ఈ కరాటే పోటీలలో జి. శశాంక్, రెండు బంగారు పథకాలు, ఎం. ముకేశ్,ఒక బంగారు, మరొక వెండి, పి. హేమంత్, బంగారు, వెండి, పి. జ స్వంత్, వెండి, కాంస్య, ఇ. హిమకేష్ రెండు కాంస్య పథకాలను సాధించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అత్యద్భుతంగా రాణించి బంగారు, వెండి, కాం స్య పథకాలను సాధించిన ఈ కరాటే చిచ్చర పిడుగులు హనుమాన్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ-సింహపురిలో మాస్టర్ ఫిఫ్త్ డాన్ బ్లాక్ బెల్ట్ ఇంటర్నేషన ల్ గోల్డ్ మెడలిస్ట్ పాశం అశోక్ దగ్గర శిక్షణ పొందారు.

ఎంపికైన విద్యార్థులు

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలో జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సయ్యద్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ అల్లావుద్దీన్ అధ్యక్షతన మౌలానా అబ్బుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న, మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, అసమాన విద్యావంతుడు,గొప్ప పాత్రికేయుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన దర్గా ప్రాంతంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆయన ఆశయాలతో కాంగ్రెస్ పార్టీని మున్ముందు జిల్లాలో మరింత బలోపేతం కావడానికి ఎల్లవేళలా తాము కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమ ంలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ వై.మల్లికార్జున, రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ హాజీ మహమ్మద్ అనీఫ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నజీర్ బాషా, నెల్లూరు మైనారిటీ ప్రెసిడెంట్ ఎస్.కె సమీర్, కరీముల్లా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం పట్టణ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఎండిఒ బాధ్యులు రఫీ ఉద్దీన్ మాట్లాడారు. ఆనాడు అబుల్ కలాం భారత దేశ స్వాతం త్రం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక కొత్త మార్పులు సృష్టించి దేశానికి దారులు వేసిన మహా నుభావుడు అని కొనియాడారు. ఫైన్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు సందాని భాష ,ముస్లిం ఐక్యవే దిక సభ్యులు మహ బూబ్ బాషా, ఎండిఒ సభ్యులు మౌల్వి నసీర్, ముస్తఫా, నయీమ్ భాష, మునీర్ భాష ,అన్వర్ పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో

కందుకూరులో

దేవాలయం వద్దే వైన్‌షాపు

అవస్థల్లో భక్తులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్థానిక బస్టాండ్ సమీపంలో పుణ్యక్షేత్రం ఉంది. దాని ఎదురుగా వైన్ షాప్ ఏర్పాటు చేశారు. అక్కడే మందు బాబులు తాగుతూ చిందులే స్తున్నారు. దేవాలయంకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఇబ్బందికరం కలిగిస్తున్నారు. దీంతో దేవాలయానికి రావాలంటే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. మందు బాబులు అక్కడే ఏర్పాటు చేసినటువంటి పక్కపక్క రూములలో తిరుబండారాలు, వాటర్ ప్యాకెట్లు ఏర్పాటు చేయడంతో షాపు వద్ద మందు బాటిల్ కొనుక్కొని, అక్కడ ఉన్న బహిరంగ ప్రదేశాల్లో నిత్యం తాగడం జరుగుతూ ఉంది. ఈ విషయాన్ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐకు తెలియ జేయగా, వారు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరి స్తున్నారు. అక్కడ రూములకు మేము ఎలాంటి పర్మిషన్లు ఇవ్వలేదని తెలియజే శారు. ఇకనైనా ఈ విషయాన్ని జిల్లా అధికారులు గుర్తించి షాపును వేరేచోటకు మార్చాలని గ్రామస్తులు,షాప్ యజమా నులను కోరారు.

గుడి ఎదుట వైన్ షాపు

దారి ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు

పంట పొలాలకి వెళ్లే రహదారిని రాత్రికి రాత్రి ఆక్రమించి ఎవరూ వెళ్లకుండా కందకం తీయడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. గుడ్లూరు మండలం నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న నరసాపురానికి చెందిన పలువురు రైతులు ఈ సమస్యపై గుడ్లూరు రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పొలానికి పోయే రహదారిని అదే గ్రామానికి చెందిన దాసరి వెంకటరమణయ్య అనే పెత్తందారు ఆక్రమించారని 14 మంది రైతులు తెలిపారు. స్పందించిన రెవెన్యూ అధికారి జి స్వర్ణ పరిశీలించి న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు

కరూర్ వైశ్యా బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక పొదలకూరు రోడ్డు ఎన్.సి.సి కాలనీ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన కరూర్ వైశ్య బ్యాంక్ శాఖను కమిషనర్ సూర్య తేజ సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంతో విశిష్టత కలిగిన కరూర్ వైశ్య బ్యాంక్ నెల్లూరు నగరంలో మూడవ శాఖను స్థానికంగా ఏర్పాటు చేసి బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. బ్యాంకింగ్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ ఆకాంక్షించారు.వైద్యులు డాక్టర్ అనూష, బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ, బ్రాంచ్ మేనేజర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.

18న ఇళ్ల స్థలాలు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి -కందుకూరు

పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు.. పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ ఈనెల 18న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు తెలిపారు.

సోమవారం వారు ఇక్కడ మాట్లాడారు. వై ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్, ఏఐవైఎఫ్ నాయకులు హరిబాబు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఏది..? పి.చంద్రశేఖర్‌రెడ్డి:ఎంఎల్‌సి

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రధాన అంశాలు ఏమీ లేవు. నిరుద్యోగ భృతి రూ.3 వేలు ప్రస్తావన లేదు. 19-59 సంవత్సరాల మహిళలకు రూ.18వేల మాటే లేదు. ఉచిత బస్సు ప్రభుత్వానికి గుర్తు రాలేదు.

52 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం రూ.10వేల కోట్లు అవసరం ఉంది. ప్రభుత్వం కేవలం రూ. 4500 కోట్లు కేటాయించింది. రైతులకు కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో మెలిక పెట్టి సాయం ప్రకటించింది. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ గుర్తుకు రాలేదు.

వైసిపి ఎంఎల్‌ఎలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

ప్రజాశక్తి-కందుకూరు

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి పరిష్కారం దిశగా అడుగులు వేయడానికి అసెంబ్లీ వేదిక అయినప్పటికీ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా మొహంచాటేసి ప్రజల సమస్యలను గాలికొదిలేసిన వైసిపి ఎంఎల్‌ఎలు రాజీనామా చేసి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడారు.